క్లుప్తంగా

రైతు బజార్‌లో కూరగాయల ధరలు

కూకట్‌పల్లి: కూకట్‌పల్లి రైతు బజార్‌లో కూరగాయల ధరలు శనివారం 1కిలోకి ఈ విధంగా ఉన్నాయి. ఈ ధరలు ఆదివారం ఉదయం 9 గంటలకు వరకు ఉంటాయని అధికారులు తెలిపారు. టమాట రూ.39, వంకాయ రూ.23, బెండకాయ రూ.45, పచ్చిమిర్చి రూ.45, బజ్జిమిర్చి రూ.40, కాకరకాయ రూ.23, బీరకాయ రూ.38, క్యాబేజి రూ.15, బీన్స్ రూ.45, క్యారెట్ రూ.45, గోబిపువ్వు రూ.20, దొండకాయ రూ.18, చిక్కుడుకాయ రూ.45, గోరుచిక్కుడు రూ.28, బీట్‌రూట్ రూ.28, క్యాప్సికం రూ.43, ఆలుగడ్డ రూ.23, కీరా రూ.20, దోసకాయ రూ.15, సొరకాయ రూ.15, పొట్లకాయ రూ.15, కంద రూ.35, ఉల్లిపొరక రూ.35, ఉల్లిగడ్డ రూ.24, మామిడికాయ 15 నుంచి 20, అరటికాయ 10 నుంచి 11, చామగడ్డ 23, ముల్లంగి 6 నుంచి 8, చిలగడ దుంప 35, గుమ్మడికాయ 30, నిమ్మకాయలు 16 నుంచి 20, మునగకాయలు 4 నుంచి 5, బొప్పాయి 40, పుట్టగొడుగులు 40, ఎండుమిర్చి 160, వెల్లుల్లి 160, చింతపండు 160, పండుమిర్చి 80, ఉసిరి 105, కరివేపాకు 60, పల్లికాయ 60 ధరలు ఉన్నాయి.

డీవీజీ ట్రస్ట్ ద్వారా ఆర్థికసాయం

ఆల్విన్‌కాలనీ: ఉజ్జయిని మహంకాళి నగర్ కాలనీలో నివసించే రమణయ్య అనారోగ్యంతో మృతిచెందాడు. విషయం తెలుసుకున్న కార్పొరేటర్ దొడ్ల వెంకటేష్‌గౌడ్ బాధిత కుటుంబ సభ్యులను శనివారం పరామర్శించి డీవీజీ ట్రస్ట్ ద్వారా ఆర్థికసాయం అందజేశారు. కార్యక్రమంలో అశోక్, రాము, పాండు, ఈశ్వర్, రాంబాబు, రమాచారి, కాలనీ వాసులు పాల్గొన్నారు.

సమస్యల పరిష్కారానికి కృషి



నాలా పరిశీలిస్తున్న రాఘవేందర్ తదితరులు

మోతీనగర్: మూసాపేట డివిజన్ కంటెస్టెడ్ కార్పొరేటర్ గోపిశెట్టి రాఘవేందర్ బబ్బుగూడ బస్తీని శనివారం పరిశీలించారు. డ్రైనేజీ సమస్య, వీధి లైట్లు, నాలా పనులు తదితరుల సమస్యలను అధికారుల దృష్టికి తీసుకెళ్లి పరిష్కరించేలా కృషి చేస్తానని అన్నారు. కార్యక్రమంలో డివిజన్ అధ్యక్షుడు సతీష్ గౌడ్, బబ్బుగూడ అధ్యక్షులు శ్రీను, ప్రధాన కార్యదర్శి అంజి, ప్రసన్న వేంకటేశ్వర స్వామి ఆలయ చైర్మన్ బుచ్చయ్య, కాంగ్రెస్ నాయకులు సలీం, ఆనంద్ రెడ్డి, ఏఎంసీ డైరెక్టర్ సుధాకర్ రెడ్డి, కృష్ణగౌడ్, కురువ రాజు, యువజన కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శి సాయి, అక్రమ్, సోను, సాత్విక్, సుందర్, చిన్న, మణి, రేవంత్ పాల్గొన్నారు.

రోడ్డుపై మట్టి తొలగింపు



ఆల్విన్‌కాలనీ: హైదర్‌నగర్ డివిజన్ పరిధిలోని నిజాంపేట్ రోడ్డు కిందికుంట చెరువు వద్ద భారీ వర్షాలకు రోడ్డుపైకి మట్టి కొట్టుకువచ్చింది. మట్టిని డిజాస్టర్ మేనేజ్‌మెంట్ సంస్థ, ఇంజనీరింగ్ విభాగం అధికారులు శనివారం తొలగించారు. పనులను శనివారం కార్పొరేటర్ నార్నే శ్రీనివాసరావు పరిశీలించి మాట్లాడారు. కాలనీలో ఏ చిన్న సమస్య వచ్చినా తన దృష్టికి తీసుకువస్తే అధికారుల దృష్టికి తీసుకువెళ్లి పరిష్కరిస్తామన్నారు. కార్యక్రమంలో జీహెచ్‌ఎంసీ వర్క్ ఇన్‌స్పెక్టర్ మహేదవ్, డిజాస్టర్ మేనేజ్‌మెంట్ సూపర్‌వైజర్ గురు, పృథ్వీరాజ్, వాటర్ వర్క్స్ నరేంద్ర తదితరులు పాల్గొన్నారు.

ఆకట్టుకున్న సాంస్కృతిక కార్యక్రమాలు



కూచిపూడి నృత్యంలో పాల్గొన్న భరత్‌నగర్ కాలనీకి చెందిన చిన్నారులు

మూసాపేట: భరత్‌నగర్ కాలనీకి చెందిన విద్యార్థులు కృష్ణాష్టమి సందర్భంగా శనివారం అన్నమయ్యపురం ఆలయంలో భక్తి, ఆనందాల మధ్య సాంస్కృతిక కార్యక్రమాలు ఘనంగా నిర్వహించారు. నృత్య గురువు డా. హేమ వనసర్ల శిష్యులు అనూష, శ్రీదర్శిని, మనస్వి, శృతి, వరేణ్య, కీర్తన, ధన్విత, భార్గవి తదితరులు ప్రదర్శనలో పాల్గొని ప్రతిభను ప్రదర్శించారు. గోదా కల్యాణం, ముద్దుగారే యశోద వంటి భక్తిరస భరిత కృతులను నృత్య రూపకంగా ఆవిష్కరించారు.

వ్యర్థాలు తొలగించరేం!

- చెత్తాచెదారంతో కంపుకొడుతున్న రైల్వేట్రాక్ పరిసరాలు
- నిలిచిన వర్షపునీటితో బురదమయం
- అధికారులకు విన్నవించినా ఫలితం శూన్యం



వివేకానందనగర్‌లో రోడ్డు నంబర్ 1లో..

మోతీనగర్: వర్షాలకు అల్లాపూర్ డివిజన్ కొత్తూరు సీతయ్య నగర్ రైల్వే ట్రాక్ పక్కన చెత్తా చెదారంతో పాటు రోడ్లన్నీ బురదమయంగా మారాయి. జీహెచ్‌ఎంసీ మూసాపేట సర్కిల్ కూతవేటు దూరంలో కొత్తూరు సీతయ్య నగర్ ఉంది. నిత్యం ఆ దారి నుంచి స్థానిక ప్రజా ప్రతినిధులు, అధికారులు రాకపోకలు కొనసాగిస్తుంటారు. ఇటీవల కురిసిన వర్షానికి చెత్తా చెదారం వేయటంతో దుర్గంధం, దుర్వాసన వస్తుంది. అధికారులకు విన్నవించినా ఫలితం లేదని సమీప నిర్వాసితులు పేర్కొంటున్నారు. చెత్తా చెదారాన్ని తొలగించకుండా చెత్తను జేసీబీ సహాయంతో అటు ఇటూ తిప్పి అక్కడే వదిలేసి అధికారులు మమ అనిపిస్తున్నారని పలువురు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. అసలే రైల్వే ట్రాక్ పక్కనే కాలనీ ఉండటంతో ఎప్పుడు చూసినా దుర్గంధం, దుర్వాసనతో తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. అంతేకాకుండా జంతు కబేలా వ్యర్థాలను సైతం అక్కడే పారవేస్తున్నారు. దానికి తోడు వర్షాలు కురుస్తుండటంతో ఆ ప్రాంతం ఎప్పుడు చూసినా బురదమయంగా మారుతుంది. అదే విధంగా డివిజన్ పరిధిలోని శ్రీ వివేకానందనగర్ రోడ్డు నంబర్ 1లో వర్షాలకు ఇళ్లల్లోకి వర్షం నీరు రావడంతో స్థానికులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. రైల్వే ట్రాక్ కింద నుంచి వర్షం నీరు వెళ్లే విధంగా పైపులైన్ లేకపోవడంతో వర్షం నీరుతో పాటు మురుగు నీరు ఇళ్లల్లోకి వస్తుందని స్థానికులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ఇప్పటికైనా ప్రజా ప్రతినిధులు, రైల్వే అధికారులు, జీహెచ్‌ఎంసీ అధికారులు సమన్వయంతో మురుగునీరు సాఫీగా వెళ్లేలా చర్యలు తీసుకోవాలని కాలనీవాసులు కోరుతున్నారు.





రైల్వే ట్రాక్ పక్కన చెత్తా చెదారం, బురదమయంగా మారిన ప్రాంతం

నిధులున్నా నిర్లక్ష్యం ఎందుకు?



నాలా పనులను పరిశీలిస్తున్న ఎమ్మెల్యే కృష్ణారావు



ప్రభుత్వ ఆసుపత్రిని పరిశీలిస్తున్న ఎమ్మెల్యే

- నాలా పనులు త్వరగా పూర్తి చేయాలి
- నాణ్యత లోపిస్తే చర్యలు తప్పవు
- ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు

కూకట్‌పల్లి: గత ప్రభుత్వంలో ఎస్‌హెచ్‌డీబీ నిధులు కేటాయించినా సున్నం చెరువు నుంచి మైసమ్మ చెరువు వరకు, కాముని చెరువు నుంచి ముళ్లకత్వ చెరువు వరకు నాలా వాల్ నిర్మాణం పనుల్లో నిర్లక్ష్యమెందుకని ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు అధికారులను ప్రశ్నించారు. రంగధాముని చెరువు నుంచి కూకట్‌పల్లి బస్ డిపో వద్ద వరకు నిర్మిస్తున్న నాలా పనులను శనివారం పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. కార్పొరేటర్‌లు ఐరిగేషన్, మున్సిపల్ అధికారులకు ఎన్నిసార్లు విన్నవించినా స్పందించకపోవటం బాధాకరమన్నారు. హైడ్రా అధికారులు కూల్చి వెళ్లి పోవటం తప్ప ఆపై వచ్చే సమస్యలకి పరిష్కారం చూపటం లేదన్నారు. గత ప్రభుత్వంలో కట్టిన రిటర్నింగ్ వాల్ వల్లే ఇప్పుడు సేఫ్ జోన్‌లో ఉన్నామని తెలిపారు. వర్షాలు వచ్చినప్పుడు హడావుడి చేసే అధికారులు కాస్త ముందుచూపుతో స్థానిక ప్రజా ప్రతినిధులతో చర్చించి సమస్య రాకుండా చూడాలని సూచించారు. ఇప్పటికే 103 కోట్ల రూపాయల నిధులు మంజూరు చేసి రెండున్నర సంవత్సరాలు గడుస్తున్నా పనుల్లో ఎందుకు జాప్యం చేస్తున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు. పనులు త్వరగా పూర్తి చేయాలని, నాణ్యత విషయంలో రాజీ పడవద్దని సూచించారు. ఏదైనా ఇబ్బంది ఉంటే తనను సంప్రదించాలని, ఇప్పటికే చాలా ఆలస్యమైందన్నారు. దీనివల్ల స్వాన్‌లేక్ అపార్టుమెంట్, పరిసర ప్రాంత ప్రజలు ఇబ్బందులు పడుతున్నారన్నారు. కార్యక్రమంలో మాజీ కార్పొరేటర్ బాబురావు, డివిజన్ అధ్యక్షులు ప్రభాకర్‌గౌడ్, వివిధ విభాగాల అధికారులు పాల్గొన్నారు.

ప్రభుత్వ ఆసుపత్రిని తనిఖీ

కూకట్‌పల్లిలోని ప్రభుత్వ ఆసుపత్రిని ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు శనివారం పరిశీలించారు. ఆసుపత్రి శిథిలావస్థకు చేరుకోవటంతో పునర్నిర్మాణం కోసం ప్రణాళికలు సిద్ధం చేయాలని అధికారులకు తెలిపారు.

ఏసీపీకి సన్మానం

కూకట్‌పల్లి: బాలానగర్ ఏసీపీ పింగిలి నరేష్ రెడ్డి గోల్కొండ కోటలో జరిగిన 79వ స్వాతంత్ర్య దినోత్సవ వేడుకల్లో ఇండియన్ పోలీస్ మెడల్ అందుకున్నారు. దీంతో శనివారం కూకట్‌పల్లి ఉమ్మడి ప్రెస్‌క్లబ్ అధ్యక్షుడు ఎర్ర యాకయ్య, కార్యవర్గ సభ్యులు ఏసీపీని కలిసి సన్మానించారు. కార్యక్రమంలో నాగుల అంజిబాబు, నర్సింగ్‌రావు, రవికుమార్, ఎర్ర వీరన్న తదితరులు పాల్గొన్నారు.



వ్యాపారులకు ఇబ్బందులు కలిగించొద్దు

కూకట్‌పల్లి: ఫుట్‌పాత్‌పై జీవనోపాధి కోసం చిన్న చిన్న వాపారాలు చేసే పేదలకు ఇబ్బందులు కలిగించొద్దని ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు అన్నారు. శనివారం కేపీహెచ్‌బీ కార్పొరేటర్ మందడి శ్రీనివాసరావుతో డివిజన్‌లోని 4వ ఫేజులో పర్యటించారు. నాన్‌వెజ్ మార్కెట్ పరిసర ప్రాంతాలను పరిశీలించారు. గత ముఖ్యమంత్రి కేసీఆర్ పాలనలో ఫుట్‌పాత్ మీద వ్యాపారాలు చేసుకునే చిరు వ్యాపారస్తును, నిరుపేదలను ఇబ్బంది పెట్టిన పాపాన పోలేదన్నారు. కానీ నేటి ప్రభుత్వం ఎవరినీ బతకనివ్వడం లేదని ఆగ్రహం వ్యక్తం చేశారు. డబ్బాలు తొలగించటం వల్ల వారి కుటుంబాలు రోడ్డున పడుతున్నాయని ఆవేదన వ్యక్తం చేశారు. ఎట్టి పరిస్థితిలో వారి జోలికి వెళ్లవద్దని అధికారులకు సూచించారు. అనంతరం కార్పొరేటర్ మందడి శ్రీనివాసరావు 7వ ఫేజులో ఉన్న ధోబీ ఘాట్ వద్ద నిర్మాణంలో ఉన్న భవనానికి అడ్డుగా ఉన్న విద్యుత్ తీగలను మళ్లించాలని అధికారులకు సూచించారు. కార్యక్రమంలో డివిజన్ అధ్యక్షులు కృష్ణారెడ్డి, రాజేష్, భవాని, భారతి, రమాదేవి, లత, హౌసింగ్ బోర్డు అధికారులు, కాలనీ వాసులు పాల్గొన్నారు.



4వ ఫేజ్‌లో పర్యటిస్తున్న ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు, కార్పొరేటర్ శ్రీనివాసరావు, అధికారులు

సమస్యలు పరిష్కరించాలని ఎమ్మెల్యేకు వినతి

కూకట్‌పల్లి: అంబేడ్కర్ వీకర్ సెక్షన్ కాలనీలో నెలకొన్న డ్రైనేజీ సమస్యను పరిష్కరించాలని ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావును కాలనీ వాసులు శనివారం క్యాంపు కార్యాలయంలో కలిసి వినతిపత్రం అందించారు. ఈ సందర్భంగా కాలనీ వాసులు మాట్లాడుతూ.. రోడ్లపై డ్రైనేజీ నీరు ప్రవహించి దుర్గంధం, దుర్వాసన వస్తుందని తెలిపారు. వెంటనే ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు ఫోన్ ద్వారా సంబంధిత అధికారులతో మాట్లాడి సమస్యను వివరించారు. కార్యక్రమంలో సాయికిరణ్, కాలనీ వాసులు పాల్గొన్నారు.



మట్టి గణపతులను పూజించాలి

మోతీనగర్: పర్యావరణ పరిరక్షణ కోసం ప్రతి ఒక్కరూ మట్టి గణపతిని పూజించి నిమజ్జనం చేయాలని జై గణేష్ భక్తి సమితి చైర్మన్ కె.ఎస్. ఆనందరావు అన్నారు. శనివారం నగర మేయర్ గద్వాల విజయలక్ష్మిని కలిసి ఈ నెల 27న వినాయక చవితి సందర్భంగా పర్యావరణ పరిరక్షణలో భాగంగా ఉచితంగా మట్టి గణపతులను పంపిణీ చేస్తామని, ప్రభుత్వం ద్వారా కూడా సహాయ సహకారాలు అందించాలని కోరారు. దీనికి సానుకూలంగా స్పందించడంతో పాటు జై గణేష్ భక్తి సమితి ఆధ్వర్యంలో చేపడుతున్న ఉచిత మట్టి గణపతులకు జీహెచ్‌ఎంసీ తరపున పూర్తి సహాయ సహకారాలు అందజేస్తామని హామీ ఇచ్చారని తెలిపారు. కార్యక్రమంలో సమితి చైర్మన్ సభ్యులు లయన్ అన్నెం కోటిరెడ్డి, సునీతారెడ్డి తదితరులు పాల్గొన్నారు.

నవోదయ కాలనీ సమస్యలు పరిష్కరిస్తా

పీఏసీ చైర్మన్ అరెకపూడి గాంధీ



ఎమ్మెల్యేతో నవోదయ కాలనీ వాసులు

ఆల్విన్‌కాలనీ: నవోదయ కాలనీ సమస్యల పరిష్కారానికి కృషి చేస్తానని పీఏసీ చైర్మన్ గాంధీ అన్నారు. కాలనీ వాసులు వివేకానందనగర్‌లోని ఎమ్మెల్యే కార్యాలయంలో గాంధీని కలిసి అభివృద్ధి పనులపై వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. కాలనీలో ఇప్పటికే మౌలిక వసతులు కల్పించామని, అసంపూర్తిగా ఉన్న రోడ్లను త్వరగా పూర్తి చేస్తామని హామీ ఇచ్చారు. త్వరలో నవోదయ కాలనీలో పర్యటిస్తానన్నారు. త్వరలో అవసరమున్న చోట రోడ్లను, యూజీడీ పైపులైన్‌లు ఏర్పాటు చేస్తామని తెలిపారు. కార్యక్రమంలో నవోదయ కాలనీ వాసులు రాజిరెడ్డి, శర్మ, సిద్ధార్థ, గణేష్, మదన్, లక్ష్మణ్, భార్గవ్, శివశంకర్, వాసుదేవరావు, శ్రీనివాస్, సురేష్, రాజేంద్ర, కాలనీ వాసులు పాల్గొన్నారు.

పిల్లలను తల్లిదండ్రులు ప్రోత్సహించాలి



కూకట్‌పల్లి : రెయిన్‌బో చిల్డ్రన్ ఫిల్మ్ సొసైటీ చిల్డ్రన్ కల్చరల్ ప్రోగ్రాం, కాంపిటీషన్స్ కూకట్‌పల్లిలోని భారత్ వికాస్ పరిషత్ ఆడిటోరియంలో ఘనంగా జరిగాయి. పలువురు బాల బాలికలు తమ కళా నైపుణ్యాన్ని ప్రదర్శించారు. దేశభక్తి, క్లాసికల్, సెమీ క్లాసికల్, వెస్టన్ పాటల్లో తమ ప్రతిభను చాటి బహుమతులు అందుకున్నారు. కార్యక్రమానికి ప్రత్యేక అతిథిగా కౌశిక్, గౌరవ అతిథిగా శ్రీరాజ్, ముఖ్య అతిథిగా బిక్కవల్లి సత్యానందం, ఇతర అతిథులుగా నిర్మాత భద్రినాథ్, నటీనటులు లావణ్య, మాధవి, అరుణ్‌కుమార్, నాగభైరవ హాజరై విజేతలకు బహుమతులు అందేశారు. సొసైటీ ప్రధాన కార్యదర్శి, బాలల చిత్రదర్శకుడు కె. మోహన్ కార్యక్రమాన్ని ఘనంగా ఏర్పాటు చేసి పిల్లలను ప్రోత్సహించడం ప్రశంసనీయం అని అతిథులు కొనియాడారు. తల్లిదండ్రులు తమ పిల్లలను కళల్లో రాణించేలా ప్రోత్సహించాలి అని కె. మోహన్ సూచించారు. సాంస్కృతిక కార్యక్రమానికి జి. నవీన్, ఆర్. లావణ్య కో ఆర్డినేటర్లుగా, యాంకర్‌గా నివేదిత వ్యవహరించారు.

వరదనీటి సమస్యను పరిష్కరిస్తాం



ఆల్విన్‌కాలనీ: భారీ వర్షాలతో ఆల్విన్‌కాలనీ డివిజన్ ఉషాముళ్లపూడి ప్రధాన రోడ్డులోని ఎల్లమ్మ చెరువు పెట్రోల్ బంక్ వద్ద మ్యాన్‌హోల్స్ నుంచి వరద నీరు పొంగి రోడ్డు మీద ప్రవహిస్తుంది. దీంతో ప్రజలు, వాహనదారులు ఇబ్బందులు పడుతున్నారు. విషయం తెలుసుకున్న కార్పొరేటర్ దొడ్ల వెంకటేష్‌గౌడ్ సమస్యను శనివారం జీహెచ్‌ఎంసీ, హైడ్రా, జలమండలి అధికారులకు తెలిపి పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. ఎల్లమ్మ చెరువు పక్క నుంచి పదహారు ఫీట్ల డ్రైన్ పైపులైన్ నిర్మాణ పనులు జరుగుతున్న నేపథ్యంలో డ్రైన్ పైపులైన్ డ్యామేజ్ అయ్యి సమస్య ఏర్పడుతున్నదని తెలిపారు. ఇప్పటికే హిటాచి యంత్రంతో మరమ్మతు పనులు ప్రారంభించామని తెలిపారు. ప్రజలకు ఇబ్బంది లేకుండా రోడ్డుపైకి పొంగుతున్న నీటి ప్రవాహాన్ని వెంటనే నిలిపివేసి సమస్యను పరిష్కరించాలని సంబంధిత అధికారులకు తెలిపారు. కార్యక్రమంలో దాతి రమేష్, ఎం. శ్రీనివాస్, వర్క్ ఇన్‌స్పెక్టర్ రవికుమార్, సూపర్ వైజర్ శివ, హైడ్రా సిబ్బంది, కాలనీ వాసులు పాల్గొన్నారు.

ఘనంగా కృష్ణస్వామి జయంతి వేడుకలు



విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పిస్తున్న కాసాని వీరేష్ ముదిరాజ్ తదితరులు

బాలానగర్: కూకట్‌పల్లి నియోజకవర్గ ముదిరాజ్ సంఘం ఆధ్వర్యంలో ముదిరాజ్ సంఘ వ్యవస్థాపకులు, మాజీ మేయర్ స్వర్గీయ కొర్వి కృష్ణస్వామి ముదిరాజ్ 132వ జయంతి వేడుకలు శనివారం ఘనంగా నిర్వహించారు. బాలానగర్‌లోని శోభన బస్టాప్ వద్ద అకిల భారత ముదిరాజ్ మహాసభ జాతీయ ప్రధాన కార్యదర్శి కాసాని వీరేష్ ముదిరాజ్ పాల్గొని కృష్ణ స్వామి విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. కార్యక్రమంలో బాచుపల్లి కార్పొరేటర్ ఆగం పాండు, కూకట్‌పల్లి నియోజకవర్గ ముదిరాజ్ సంఘం ఇన్‌చార్జి అంబటి శ్రీనివాస్, పారిశ్రామికవేత్త మర్రి ప్రభాకర్, బాలానగర్ డివిజన్ ముదిరాజ్ సంఘం అధ్యక్షులు ఆకుల నరేందర్, సభ్యుడు బాలింగ్ రాము, మహిళా అధ్యక్షురాలు కాలకుంట్ల స్వాతి, తులసి, పాలమూరు రాజు, సత్యనారాయణ, బాలస్వామి, మల్లేష్, బంగారయ్య, పిట్ల రాజు, ముత్యాల మురళి, రవి, అశోక్, తిరుపతి పాల్గొన్నారు.

ఘనంగా కృష్ణాష్టమి వేడుకలు

ఆకట్టుకున్న చిన్నారుల వేషధారణ

కూకట్‌పల్లి/ఆల్విన్‌కాలనీ/మోతీనగర్/ఓల్డ్‌బోయిన్‌పల్లి/మూసాపేట/కేపీహెచ్‌బీ కాలనీ : శ్రీ కృష్ణుడి జన్మదినం సందర్భంగా కృష్ణాష్టమి వేడుకలను శనివారం ఘనంగా నిర్వహించారు. ఆలయాల్లో ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఆయా పాఠశాలల్లో విద్యార్థులచే గోపికలు, కృష్ణుడి వేషధారణలో ఉట్లు కొట్టించారు. ఆయా పార్టీల నాయకులు వివిధ ఆలయాల్లో నిర్వహించిన పూజల్లో పాల్గొన్నారు.



జనతానగర్‌లో నిర్వహించిన శోభాయాత్రలో వీరబ్రహ్మేంద్ర స్వామి పీఠాధిపతులు బ్రహ్మేంద్ర వీర ధర్మజ స్వామి తదితరులు



వివేకానంద నగర్‌లోని ఇస్కాన్ దేవాలయంలో జరిగిన కృష్ణాష్టమి వేడుకల్లో పాల్గొన్న భక్తులు



గీతాంజలి మోడల్ హైస్కూల్‌లో ..



రెయిన్‌బో స్కూల్‌లో ..



గోపికలతో శ్రీకృష్ణుడు వేషధారణలో చిన్నారులు



ఇంద్రానగర్‌లో జరిగిన వేడుకల్లో టీపీసీసీ అధికార ప్రతినిధి సత్యం శ్రీరంగం తదితరులు



ఆంజనేయ నగర్‌లో వంశధార స్కూల్‌లో..



శివ రామాంజనేయ స్వామి ఆలయంలో నైవేద్యాలు